857) ముఖారి

ప॥ నీ మనసింకరాదు నేనేమిసేతురా । ఏమాటకేమాట ఇంతేల దూరులు ॥

చ॥ అంటినా నిన్నేమైనా అందరిలో పచ్చి చేసి । కంటకములాడితినా కపటాలెత్తి ।
వెంటవెంట నీ గుట్టు వెల్లవిరిసేసితినా । ఇంటిలోననున్నదాన ఇకనేల దూరులు ॥

చ॥ రమ్మంటినా నిన్ను రమణి పక్కనుండగా । సొమ్మల మోవి కెంపులు చూడబోతినా ।
నెమ్మది నీయానలలో నే తప్పు వట్టితినా । ఉమ్మడినే ఉన్నదాన ఊరకేల దూరును ॥

చ॥ ఈడ నన్ను గూడి చిత్తమేడనున్నదంటినా । వాడుమోము తెల్లబార వద్దంటినా ।
ఈడు లేక శ్రీవేంకటేశ కూడితివి నన్ను । వేడుకతోనున్నదాన వేయేల దూరుదు ॥